**భారతదేశ మాజీ రాష్ట్రపతి 'అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం.**





# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

గురువారం 16 అక్టోబర్ 2025 పేజీలు : 10




# ఆరోగ్య అభయం!

పేదలు, కార్మికులకు అందనున్న సూపర్ స్పెషాలిటీ వైద్యం

- అత్యాధునిక వసతులతో దవాఖాన నిర్మాణం
- బీఆర్ఎస్ హయాంలో రూ.188 కోట్లతో పనులు ప్రారంభం
- అప్పటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో సాకారం
- హర్షం వ్యక్తం చేస్తున్న కార్మికులు, ప్రజలు
- పటాన్‌చెరులో వంద పడకల దవాఖాన ప్రారంభానికి సిద్ధం

**పటాన్‌చెరు**

సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ తెలంగాణతో పాటు అనేక రాష్ట్రాల కార్మికులు పరిశ్రమల్లో పనిచేస్తున్నారు. కార్మికులతో పాటు పేదలకు కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు పటాన్‌చెరులో అప్పటి సీఎం కేసీఆర్ వంద పడకల దవాఖాన నిర్మాణానికి రూ. 188 కోట్లు నిధులు మంజూరు చేయించి శంకుస్థాపన చేశారు. అప్పటి ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వెంటపడి వంద పడకల దవాఖాన భవన నిర్మాణ

## సమీకృత బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనకి సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి

**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజాజ్యోతి**



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలో జిల్లా సబ్ కలెక్టర్ ఎన్ ఉమా హారతి బిసి సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిశీలించి, విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. హాస్టల్ పరిసరాల శుభ్రతపై తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రాజ్య అధికారం కోసం ఉద్యమిద్దాం

- రాజ్యాంగబద్ధంగా బీసీ జనాభా దామాస ప్రకారం 45 శాతం రిజర్వేషన్ కావాలి
- గత ప్రభుత్వాలు మనల్ని మోసం చేశాయి
- 33 శాతం రిజర్వేషన్ కూడా అందివ్వలేదు
- రాష్ట్రంలో 65 బీసీ జనాభా కు కావలసిన రిజర్వేషన్ అవసరం
- ఉద్యమిస్తే పోయేదేమీ లేదు కొట్లాడుతూనే వస్తుంది
- ఆర్థిక సామాజిక విద్యా పరంగా తరతరాలుగా తొక్కబడము జరిగింది
- జాతీయ రాష్ట్ర బీసీ కమిటీల పిలుపుమేరకు బంధు నిర్వహించాలి
- మరో తెలంగాణ ఉద్యమంలలా బీసీ ఉద్యమం రావాలి
- 18న రాష్ట్ర బంద్ విజయవంతం చేద్దాం



# ఆర్ వి ఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో దంతాన్ పల్లి లో ఉచిత వైద్య శిబిరం

## వైద్యులను అభినందించిన మాజీ సర్పంచ్ కన్యారం దుర్గేష్

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 15:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దంతాన్ పల్లి గ్రామంలో బుధవారం నాడు ఆర్ వి ఎం ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది,ఈ ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ సర్పంచ్ కన్యారం దుర్గేష్ ,ఉపసర్పంచ్ ములుగు నాగేశ్వరరావు ప్రారంభించడం జరిగింది,ఈ ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న 250 మంది స్థానికులు ఆర్ వి ఎం ఆసుపత్రి డాక్టర్ల చేతుల మీదుగా వివిధ రకాలైన వైద్య చికిత్సలు చేయించుకోవడం జరిగింది,వైద్య చికిత్సలు చేయించుకున్న వారందరికీ,ఆర్ వి ఎం ఆసుపత్రి వారు ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కన్యారం దుర్గేష్ మాట్లాడుతూ దంతాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఆర్ వి ఎం ఆసుపత్రి వారు ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించి మందులు పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన ఆర్ వి ఎం యాజమాన్యాన్ని,డాక్టర్లను అభినందించారు,ఈ



కార్యక్రమంలో ఆర్ వి ఎం ఆసుపత్రి వైద్యులు శుభం, సింధు, మానస్, సౌమ్య, మర్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, ప్రకాష్, స్థానికులు శివకుమార్, నరసింహులు, మధు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు,

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రమణ గౌడ్

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 15:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం బిఖ్య తాండ పంచాయతీ కి చెందిన ధనావత్ ధన్ సింగ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే, విషయం తెలుసుకున్న శివ్వంపేట మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు వై రమణ గౌడ్,బిఖ్య గ్రామ పంచాయతీని సందర్శించి బాధితుల ఇంటికి వెళ్లి ధన్సింగ్ మృతిపై వివరాలను అడిగి తెలుసుకున్నారు,ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం కల్పించారు,బిఆర్ఎస్ పార్టీ తరపున తప్పకుండా అండగా ఉంటామని హామీ ఇచ్చారు,అనంతరం రమణ గౌడ్ తన వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు మూడు వేల రూపాయల ఆర్థిక



సాయం అందజేశారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ముద్ద గళ్ళ లక్ష్మీ నరసయ్య,పర్కిబండ మాజీ సర్పంచ్ పూల అర్జున్, తదితరులు ఉన్నారు,

# ఆరోగ్య అభయం..!

పనులు పూర్తిచేయించారు. అత్యాధునిక సౌకర్యాలు, కార్పొరేట్ స్థాయిలో సేవలు అందించేలా దవాఖాన నిర్మాణం చేపట్టారు. ఈఎన్‌టీ, డెర్మటాలజీ, జనరల్ మెడిసిన్,జనరల్ సర్జరీ, న్యూరోసర్జన్ ఎండోస్కోపి, ఎక్స్‌రే, ఓపీ సేవలు అందించేందుకు ప్రత్యేక గదులు నిర్మించారు.ఆపరేషన్ థియేటర్, ఐసీయూకు ప్రత్యేక వార్డులు సిద్ధం చేశారు. ఎమర్జెన్సీ ఆర్థోపెడిక్ సేవలు అందించేందుకు సిద్ధం చేస్తున్నారు. గైనకాలజీ వార్డుకు ప్రత్యేక గదులు నిర్మాణం చేశారు. చిన్నపిల్లల ఈఎస్ఆర్ అత్యవసర విభాగం నియోనేటల్ కేర్ యూనిట్, ఐసీయూ వార్డులు ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నారు. పటాన్‌చెరు దవాఖానకు ప్రస్తుతం నిత్యం 1000 నుంచి 1200 వరకు ఓపీ కేసులు నమోదవుతున్నాయి. దవాఖానలో 25 మంది వైద్యులు, 40 మంది హెడ్ నర్సులు, స్టాఫ్ నర్సులు పనిచేస్తున్నారు. 8 మంది ఫార్మసిస్టులు , 4 ల్యాబ్ టెక్నీషియన్లు ఉన్నారు. 40 మంది పారిశుధ్య సిబ్బంది పనిచేస్తున్నారు. కొత్త దవాఖాన అందుబాటులోకి వస్తే కార్పొరేట్ స్థాయిలో వైద్యసేవలు అంది రోగుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.



**బ్లడ్ బ్యాంకు ఏర్పాటు**

పటాన్‌చెరు దవాఖాన భవనంలో వంద యూనిట్ల రక్తం నిల్వ చేసేందుకు వీలుగా బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులకు రక్తం అందించేందుకు బ్లడ్ బ్యాంకు ఉపయోగపడనున్నది. పటాన్‌చెరు పారిశ్రామిక వాడ కావడంతో పాటు 65వ జాతీయ రహదారి, ఓఆర్‌ఆర్ ఉండడంతో అత్యవసర పరిస్థితిలో వైద్యసేవలు అందించేందుకు ఈ దవాఖాన కీలకంగా మారనున్నది. బ్లడ్ బ్యాంకు ఏర్పాటు చేస్తుండడంతో అత్యవసర పరిస్థితుల్లో రక్తం అంది క్షతగాత్రుల ప్రాణాలు నిలిచే అవకాశం ఉంది. గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంతో అత్యవసరంగా రక్తం లభించక మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయి.పారిశ్రామిక ప్రాంతం కావడంతో పరిశ్రమల్లో ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. కొత్త దవాఖాన ప్రారంభిస్తే కార్మికులతో పాటు పేదలకు వైద్యం అంది ప్రాణాలు నిలిచే అవకాశం ఉంది.

# భారతదేశ మాజీ రాష్ట్రపతి 'అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలు చిరస్మనీయం.

ఉపాధ్యాయుడు భరత్



**కల్హే ర్. 15. అక్టోబర్ ట(ప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్ లోని మహాదేవపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో బుధవారం మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి విద్యార్థులు, ఉపాధ్యా యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవల గురించి కొనియాడారు. ఆనాటి మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ తో కలిసి ఫోక్రాన్ యుద్ధ ప్లాట్ ను నిర్మించి అటల్ బిహారీ వాజ్పేయి తో కలిసి అను బాంబు నిర్మాణాన్ని మరియు భారతదేశ మిస్సైల్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేసిన గొప్ప మహోన్నతుడు వేగాన్ని అగ్ని పరీక్ష లాంటి ఆయుధాలను నేటి యువలకు యువకులకు సైనికులకు అందించిన మేటి విజ్ఞాన నాయకుడని. నేటి యువతరం ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఉపాధ్యాయులు భరత్, వంశీకృష్ణ పాల్గొన్నారుద

# 'ఉపాధి పనులు చేపట్టాలి' ప్రతి ఒక్కరికి ఉపాధి హామీ ప్రతి కర్షక శ్రామికునికి ప్రతిఫలాలు ఉపాధి హామీ ద్వారా అందాలి



**కల్హే ర్. 15. అక్టోబర్ట ప్రజా జ్యోతిఊ** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో మండల ఎంపీడీవో రమేష్ బాబు ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు తప్పనిసరిగా పని కల్పించాలని ఎంపీడీవో రమేశ్ బాబు ఆదేశించారు. బుధవారం కల్హేర్ మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. మహిళా కార్మికులకు గాని పురుష కార్మికులకు గాని వికలాంగులకు వారిఎవరికి ఎటువంటి వారి అర్హతను బట్టి అవశ్యకతను బట్టి ఎవరికి ఉపాధి హామీ పథకం యొక్క లాభనష్టాలపై అవగాహన కలిగిస్తూ వారికి పని కల్పిస్తూ వారు చేస్తున్న పనిపై పూర్తి అవగాహన తో ఇతరులకు లాభం వచ్చేటట్టు చూడగలరని ఎంపీడీవో రమేష్ బాబు సిబ్బందికి తెలిపారు. ఎటువంటికార్యక్రమంలో ఏపీవో వేణుమాధవ్, ఫీల్ అసిస్టెంట్లు. సిబ్బంది. పాల్గొన్నారు.

# పెద్ద శంకరంపేటలో 2 నెలలు గా మిషన్ భగీరథ నీటి కష్టాలు.....

**పేట నీటి సమస్య పరిష్కారానికి ముందడుగు వేసిన మురళి పంతులు....**

**పెద్ద శంకరం పేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట పట్టణం లో గత రెండు నెలలుగా మిషన్ భగీరథ మంచినీరు అందక ప్రజలను త్రాగు నీరు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.. గ్రిడ్ ఇ ఇ కి పలు మార్లు ప్రజలు తమ సమస్యను చెప్పిన పరిస్థితుల్లో మార్పు కనిపించకపోవడంతో పెద్ద శంకరంపేట పట్టణానికి చెందిన నాయకులు మురళి పంతులకు ప్రజలు తమ సమస్యను వివరించారు. త్రాగు నీటి సమస్య తో ప్రజలు ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని పరిష్కారానికి ముందుకు వచ్చిన మురళీ పంతులు బుధవారం రేగోడు గ్రామంలో రైతు పొలంలో పైప్ లైన్ లీకేజ్ సమస్యను పరిష్కరించడానికి రైతు పొలం వద్ద కు పేట పంచాయతీ కార్యదర్శి వెంకట రాములు తో వెళ్లి సందర్శించి సదరు రైతుతో చర్చించారు. అనంతరం గ్రిడ్ డి ఇ సునీత ను చరవాణిలో సంప్రదించగా నిధుల కొరత వల్ల సమస్యను



పరిష్కరించలేకపోయామని అధికారి తెలపడం తో తన సొంత డబ్బులతో పైప్ లైన్ లీకేజీ పనులను చేస్తున్నారు. 10 రోజుల్లో గ్రామానికి మిషన్ భగీరథ త్రాగునీటిని అందించేలా కృషి చేస్తానని తెలిపారు.. తన సొంత డబ్బులతో ప్రభుత్వంపై ఆధారపడకుండా మిషన్ భగీరథ మంచి నీటి సమస్య పరిష్కారానికి ముందుకు వచ్చిన మురళి పంతులను కృషిని పలువురు అభినందిస్తున్నారు....

# పొగాకు గుట్కా ఉపయోగించడం వలన కలిగే దుష్ఫలితాలపై అవగాహన

**పొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణువర్ధన్ రెడ్డి.**

**కల్హే ర్. 15. అక్టోబర్ ట్రప్రజా జ్యోతిఉ** ఊపిరితిత్తులకు క్యాన్సర్కు మొదటి మెట్టు పొగాకు నమలడం ధూమపానం చేయడం. ప్రతి ఒక్కరూ పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో మరియు వివిధ. గ్రామాల మండల కేంద్రాలలో మరియు చౌరస్తాలో టొబాకో యూత్ క్యాంపెయిన్ ప్రారంభించారు. యువతను లక్ష్యంగా చేసుకుని 60 రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పొగాకు ఉత్పత్తులైన గుట్కా కైని, జర్దా సిగరేట్, చుట్ట, బీడీ, పాన్ మసాలాలు వినియోగించడం ద్వారా నోరు, గొంతు, ప్రేగు, ఊపిరితిత్తులు, గుండె క్యాన్సర్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువగా ఉంటుంది కావున మృత్యుకు దగ్గరి దారి ఏదైనా ఉందంటే మాదకద్రవ్యాల సేవనం వ్యసనంగా మారిన పొగాకు నమలడం సిగరెట్ బీడీ వంటి వాటిని ఉపయోగించడం నవ సమాజానికి ఉపయోగం లో పనికిరాని అలవాట్లను వెంటనే యువతీ యువకులు




వదిలి పెట్టాలని అన్నారు . పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగాకు ఉత్పత్తులను వినియోగించకూడదని సూచించారు. ర్యాలీ అనంతరం కాలనీ కూడలిలో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలోపొగాకు నియంత్రణ సూపర్వైజర్ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు . ,ప్రజా ప్రతినిధులు.వివిధ గ్రామాల నాయకులు, పోలీసు సిబ్బంది , స్థానిక ప్రజలు ప్రజా నాయకులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు స్థానిక ప్రజలు ప్రజా నాయకులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు

# దివంగత నేత దేశ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రేరణ కార్యక్రమం.

**బంగారు తల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**కల్హే ర్. 15. అక్టోబర్ ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయ నియోజకవర్గం ప్రతి స్కూలు ప్రతి గ నేత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ప్రతి స్కూలు మరియు స్వచ్ఛంద సంస్థలు అభిమానులు దేశానికి ఆదర్శవంతుడైన మిస్సైల్ పితామహుడు ఏపీజే అబ్దుల్ కలాం యొక్క జయంతిని పురస్కరించుకొని స్వచ్ఛంద సంస్థ అయిన బంగారు తల్లి ఫౌండేషన్ కోఆర్డినేటర్ సంతోష్ ఆధ్వర్యంలో బుధవారం హన్మంతరావుపేటలో గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయన దేశానికి అందించిన సేవలు, స్ఫూర్తిదాయక జీవితం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు కలాం గారి ఆలోచనలను



తమ జీవితంలో ఆచరించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పుండ్లిక్, ఉపాధ్యాయులు వెంకట్రావు, భగవాన్ దాస్, విజయకుమార్, దేవి సింగ్, శ్రీకాంత్, దేవి సింగ్, సంజీవ్, అంజయ్య, లక్ష్మీనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాల పోచమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట..



**పెద్ద శంకరంపేట్ ప్రజా జ్యోతిబీ** పెద్ద శంకరంపేట కేంద్రంలో శ్రీ ముత్యాల పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం వేద పండితులు అభిలాష్ శర్మ మహేష్ శర్మ బృందం నిర్వాహకులు కోడగంటి ప్రసాద్ గౌడ్, కొడగ0టి ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు.. పేటకు చెందిన మల్గొండ చంద్రశేఖర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..అమ్మవారి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మురళి పతులులు, జంగం శ్రీనివాస్ సుభాష్ గౌడ్,ఆర్ ఎన్ సంతోష్ కుమార్,అన్నారం సత్యనారాయణ, గాండ్ల సంగమేశ్వర్, రాజు గౌడ్, వెంకటేశం గ్రామ ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు....

## రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ముస్లాపూర్ పాఠశాల విద్యార్థి ఎంపిక

**అల్లాదుర్గం అక్టోబర్ 15 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. .ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో అండర్ 17 బాలుర విభాగంలో ప్రజ్ఞాపూర్ లో నిర్వహించిన వాలీబాల్ పోటీలలో జడ్.పి.హెచ్.ఎస్ ముస్లాపూర్ కు చెందిన పదవ తరగతి విద్యార్థి పాంపాటి అభిలాష్ రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. .అక్టోబర్ 16, 17 తేదీలలో పటాన్చెరువులో నిర్వహించే రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించాడు. అల్లాదుర్గం మండల బహిరిన్ దిబ్బ, గ్రామానికి చెందిన విద్యార్థి అభిలాష్ ను గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు, ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు దేవానంద్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ , ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## సమీకృత బిసి బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనకి

**సబ్ కలెక్టర్ ఎన్. ఉమా హారతి**



**నారాయణఖేడ్ అక్టోబర్ 15** ప్రజాజ్యోతి సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలో జిల్లా సబ్ కలెక్టర్ ఎన్ ఉమా హారతి బిసి సమీకృత బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ వారి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పరిశీలించి, విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు. హాస్టల్ పరిసరాల శుభ్రతపై తగిన సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అనాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రాజ్య అధికారం కోసం ఉద్యమిద్దాం



రామాయంపేట అక్టోబర్ 15,, బీసీ రాజ్య అధికార ము కోసం మరో కోసంతెలంగాణ ఉద్యమంల ఉద్యమించాలని మెదక్ జిల్లా బిసి 42 శాతం బీసీ రిజర్వేషన్ కోసం కోసంమ అధ్యక్షుడు మెట్టు గంగారం పిలుపునిచ్చాడు 42 శాతం బీసీ రిజర్వేషన్ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన ఎన్నికల రిజర్వేషన్ పై స్టే రావడం పట్ల రిజర్వేషన్లు తో ఎన్నికలు ఆగిపోవడం విచారకరమన్నారు అగ్రవర్ణాల ఆధిపత్యం కోసం తరతరాలుగా బీసీలను అణచివేయడం జరుగుతుందన్నారు దేశంలోనూ రాష్ట్రంలోనూ అత్యధిక జనాభా గల బీసీలకు రాజ్యాంగబద్ధంగా భవిష్యత్తుగా 45 రిజర్వేషన్ అవసరమన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ కోసం బిల్లు తేవడం ఆమోదించడం జరిగిందన్నారు కానీ కొన్ని దుష్టశక్తులు అడ్డుకోవడం కోర్టుకు వెళ్లడం నిలిపివేయడం జరిగిందన్నారు గతంలో కూడా 33 రిజర్వేషన్ బీసీలకు అందకుండా జరిగిందన్నారు ఇలాంటి కుట్రలను ఇక ముందు సహించేది లేదని బీసీలంతా ఐక్యమత్యంతో శాతం రిజర్వేషన్ కోసం పోరాటాలన్నారు జాతీయ బీసీ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర నాయకులు జాజుల శ్రీనివాస్ ఈనెల 18న జరగవలసిన రాష్ట్ర బంద్కు బీసీలు అన్ని కుల సంఘాలు విద్యార్థి ప్రజా సంఘం నాయకులు వ్యాపార సంస్థలు సహకరించి బంధు విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సుంకోజి దామోదర్ మాట్లాడుతూ ఇదే సరైన సమయం అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బీసీలు అంత సహకరించి బిల్లు వచ్చే వరకు 42 శాతం అందరు కలిసి పోరాడాలన్నారుఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు మెట్టు గంగారం,మెదక్ బీసీ జేఏసీ అధ్యక్షులు పట్నం చంద్రశేఖర్,కోశాధికారి సుంకోజు దామోదర్ చారి,ప్రధాన కార్యదర్శి భూమ కిషన్,మెదక్ నియోజకవర్గం అధ్యక్షులు మామిడి సిద్ధరాములు,మండల అధ్యక్షులు ఉడుత రాజేష్,మెదక్ యువజన అధ్యక్షులు పోచమ్మల గణేష్,ఉపాధ్యక్షులు చింతల శేఖర్ యువజన మండల అధ్యక్షులు అల్లాడి వెంకటేష్,రామాయంపేట పట్టణ అధ్యక్షులు పచ్చంటి రాము,మెదక్ జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు కుమ్మరి కుమార్ పద్మశాలి సంఘం నాయకులు మద్దెల రమేష్,మోహన్,పట్టణ సగర సంఘం అధ్యక్షులు అజయ్ సాగర్ మరియు వినయ్ సాగర్ రజక సంఘం నాయకులు నారాయణ బీసీ జిల్లా నాయకురాలు పోచమ్మ అశ్విని శ్రీనివాస్ ప్రగతి ధర్మారం అధ్యక్షులు పీట్ల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# చేయుత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్ల పై అవగాహన కల్గి ఉండాలి



జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 15:** చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్ల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు.బుధవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపీడీవోలు ఎంపీఎస్ లు,పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, పోస్టల్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చేయూత పథకం ద్వారా అందే సామాజిక పింఛన్లు వృద్ధాప్య, వితంతు, వ్యాధిగ్రస్తుల, సామాజిక ఆర్థికంగా ,వెనుకబడిన వారికి ఇచ్చే పింఛన్ల పై గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులందరి కీ అవగాహన కలిగి ఉండాలన్నారు. వివిధ పింఛన్ల గల అర్హతలు ఏమిటి, పింఛన్లకు గల నిబంధనలు ఏమిటి అనేది కచ్చితంగా తెలుసుకోవాలన్నారు. ప్రతి సోమవారం రోజున ప్రజావాణి కార్యక్రమానికి అనేకమంది వివిధ రకాల పింఛన్ల కోసం కలెక్టర్ కార్యాలయం రావడం తరచూ మేము చూస్తున్నామని, వారిని గ్రామాల్లో ,మండల స్థాయిల్లో అవగాహన కల్పించి ,అర్హత గల వారిని అందరికి పింఛను వచ్చేలా కృషి చేయాలని అధికారులకు తెలిపారు. వివిధ పింఛన్లకు గల అర్హతలను వాటి విధివిధానాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జెడ్పి సీఈఓ ఎల్లయ్య, సెర్ప్ డైరెక్టర్ (పింఛన్లు) గోపాల్ రావు,డిఆర్డిఓ శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీడీవోలు, ఎంపీఎస్ లు, పంచాయతీ కార్యదర్శులు ,బిల్ కలెక్టర్లు, పోస్టల్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నుండి విముక్తి,,,,,,



విజయవంతగా పడిపోయిన ప్లేట్లులె ట్స్ ను పెంచి వైద్యం చేసిన డాక్టర్,,,,, ప్రజా జ్యోతి రామాయంపేట అక్టోబర్ 15 రామాయంపేట పట్టణ స్థానిక రాజరాజేశ్వరి పిల్లల హాస్పిటల్ లో ఎంతో అరుదుగా జరిగే డెంగ్యూ వ్యాధి తో ఏడేళ్ల అఖిలేష్ అనే బాలునికి పడిపోయిన ప్లేట్స్ లెట్స్ తన వైద్యంతో డెంగ్యూ వ్యాధి నుండివిముక్తి కలిగించాడని అఖిలేష్ తల్లిదండ్రులు పిల్లల డాక్టర్ ప్రదీప్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు

## ట్రాక్టర్ డాక్యుమెంట్ మిస్ చిక్కితే 1000 రూ బహుమతి యజమాని

**నారాయణఖేడ్ అక్టోబర్ 15 ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం ఉజలపాడ్ గ్రామానికి చెందిన** రోకండ్ల హన్మారెడ్డి తండ్రి రోకండ్ల సిద్దారెడ్డి, వ? 45 సంఎలు, మహింద్రా-605 ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ నెం. %ూ15జువీ% 7382 కల దానిని మహింద్రా %డ% మహింద్రా లిమిటెడ్, నారాయణఖేడ్ బ్రాంచ్ నుండి ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేశానని, మరియు అన్ని కిస్తీలు కట్టి లోన్ పూర్తిగా క్లియర్ చేసినాని,. దానికి మహింద్రా ఫైనాన్స్ వారు లోన్ టెర్మినేషన్ కొరకై నాకు నో -%ూఎంవవ్‌ఱశీఅ% ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్ వో సి) ని ఇచ్చరని. ఇట్టి ఒరిజినల్ ఎన్ వో సి కాపి పడిపోయినదని, ఎవరికైనా దొరికితే వెయ్యి రూపాయలు బహుమతి ఇస్తానని రైతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరికైనా దొరికితే ఈ క్రిందిఫోన్ నెంబర్ కు సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## బ్యాక్వర్డ్ క్లాస్ రిజర్వేషన్ బందుకు సిపిఐ పార్టీ తమ సంపూర్ణ మద్దతు

. సిపిఐ జిల్లా నాయకులు చిరంజీవి



**కల్హే ర్. 15. అక్టోబర్ ట ప్రజా జ్యోతి.ఉ** సంగారెడ్డి జిల్లాలోని నారాయ నియోజకవర్గం లోని అన్ని బీసీల సంఘాల పిలుపుమేరకు ఈనెల 18న పి పిలుపునివ్వడంతో ఈ బంద్ కు సిపిఐ పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు కేంద్ర ప్రభుత్వం బీసీల పట్ల వివక్షత చూపుతుందన్నారు బీసీలకు 42 శాతం ఇవ్వాలన్నా బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్ల వివక్షత చూపుతుందన్నారు ఇప్పటికైనా జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ 42 శాతం అమలు చేయాలన్నారు అక్టోబర్ నెల 18న జరిగే బీసీ సంఘాల పిలుపులో బీసీ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ నాయకులు కార్యకర్తలు. బీసీ సహోదరులు బిసి మహిళా మణులు వక్తలు రాజకీయ నాయకులు ప్రతి ఒక్కరు తారతమ్యం తేడా లేకుండా బందులో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగేటట్లు బీసీ గర్జన ఉండాలని ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.